www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 1 సెప్టెంబర్ 2023
5
తిరుపతి





హాజరైన జర్నలిస్టు విద్యార్థులు, ప్రజాశక్తి సిబ్బంది



వసతి గృహంలో పందుల స్వైరవిహారం

వసతి... దుర్గతి...!

దుస్థితిలో ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు

మంచినీటికీ నోచని విద్యార్థులు

ప్రాంగణాల్లో పందుల విహారం



నీరు లేదు... కుళాయీ లేదు


ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చదువులు కొనసాగించాల్సి వస్తోంది. కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోంది. సోషల్ వెల్ఫేర్ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం ఏటా నిధులు మంజూరవుతున్నా వాటిని ఎక్కడా ఖర్చు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ప్రహరీ గోడలు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, కొళాయిలు, మరుగుదొడ్లు లేక విద్యార్థుల బాధలు వర్ణనాతీతం. కనీసం స్వచ్ఛమైన తాగునీరు దొరకడం లేదు. పట్టణంలోని పలు ఎస్సీ ప్రభుత్వ హాస్టళ్ల మధ్య కనీసం ముళ్ల పొదలను తొలగించకపోవడంతో విద్యార్థులు పాములు, విష కీటకాలతో సహవాసం చేస్తుండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ముఖ్యంగా ఎస్సీ మహిళల హాస్టల్, సమీకృత బాలుర హాస్టళ్లకు ప్రహరీ గోడల నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో పందుల బెడద వర్ణణాతీతమని చెప్పాలి.

కానరాని మౌలిక వసతులు

పట్టణ పరిధిలో మూడు బాలికలు, ఒక ఎస్సీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి మాత్రమే అరకొరగా ప్రహరీ గోడలు నిర్మించారు. పలు హాస్టళ్లకు కిటికీలు, తలుపులు లేవు. ఫ్యాన్లు ఉన్నా పనిచేయవు. కొళాయిలు విరిగి పోయి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాథుడు లేడు. వసతి గృహాల నుంచి మురుగునీరు బయటకు వెళ్లే వీలు లేక హాస్టళ్ల మధ్యనే నిల్వ ఉండటంతో విద్యార్థులు దుర్గంధాన్ని భరిస్తూ చదువుకోవాల్సిందే. పట్టణంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల పక్కన ఉన్న మహిళల హాస్టల్, సమీకృత బాలుర హాస్టళ్లకు ప్రహరీ గోడ నిర్మాణ పూర్తిచేయలేదు. దీంతో పందులు నేరుగా హాస్టల్ ఆవరణలోకి చొచ్చుకొస్తున్నాయి. డిగ్రీ కళాశాల పక్కన ఉన్న ఎస్సీ మహిళా హాస్టల్‌కు ప్రహరీ గోడ లేకపోవడంతో సాయంత్రం వేళల్లో ఆకతాయిలు విద్యార్థినులను ఈవ్‌టీజింగ్ చేస్తున్నారు. తుంటరి యువకులు హాస్టల్ ఆవరణలోకి చొచ్చుకొచ్చి అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడ్డా అడిగే దిక్కు లేదు.

ప్రతి ప్రభుత్వ వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలన్న నిబంధన ఉంది. అయితే ఏ ఎస్సీ ప్రభుత్వ హాస్టల్లోనూ ఆర్వో ప్లాంట్ దర్శనమీయని పరిస్థితి ఉంది. ఫలితంగా మున్సిపల్, బోరు నీళ్లనే విద్యార్థులు తాగాల్సి వస్తోంది. కొన్ని హాస్టళ్లకు మున్సిపల్ నీరు కూడా సరఫరాకాకపోవడంతో బోరు నీరు తాగి రోగాల బారినపడుతున్నారు. కొన్ని చోట్ల నీటిలో ఫ్లోరైడ్ ఉండటంతో విద్యార్థులు ఒంటి నొప్పులు, మోకాళ్ల నొప్పులతో బాధపడాల్సి వస్తోంది. పలు వసతిగృహాలకు ఆర్వోప్లాంటు ఇస్తామంటూ ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చినా ఇప్పటివరకు ఆచరణకు నోచని పరిస్థితి. పేరుకు సంక్షేమ హాస్టళ్లే అయినా ప్రభుత్వం వాటి సంక్షేమం కోసం నయా పైసా ఖర్చు చేస్తున్న పాపాన కనిపించడం లేదు.



నీరు లేక మరుగుదొడ్లు కంపుకంపు

ప్రతిపాదనలు పంపాం

ఆనందరావు, ఏఎస్‌డబ్ల్యూవో

ఎస్సీ వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం. గతంలో ఇచ్చిన ఆర్వో ప్లాంట్లు దుస్థితికి చేరాయి. వాటి స్థానంలో కొత్త వాటి ఏర్పాటుకు నివేదిక సమర్పించాం. ఎస్సీ మహిళలు, బాలుర సమీకృత వసతిగృహాలకు ప్రహరీ గోడలు నిర్మాణం ఖర్చుతో కూడుకున్నది. గతంలో నిధుల కొరతతో అవి ఆగినా నాడు-నేడు ద్వారా పూర్తి చేసేందుకు ప్రతిపాదనలు పంపాం. త్వరలో పనులు ప్రారంభమవుతాయి.

జీవన స్థితిగతులను విశ్లేషించే పత్రిక 'ప్రజాశక్తి'



వార్షికోత్సవ ప్రత్యేక స్పెషల్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

వార్షికోత్సవ సభలో రిజిస్ట్రార్ ఎన్.రజిని



ప్రజాశక్తి - క్యాంపస్

సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజల జీవన స్థితిగతులను కళ్లకు అద్దం కట్టినట్లు విశ్లేషించే పత్రిక 'ప్రజాశక్తి' అని శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఎన్.రజిని అన్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలోని సావేరి అతిథిమందిరంలో 'ప్రజాశక్తి' 43వ వార్షికోత్సవ సభ ఎడిషన్ మేనేజర్ సివిఎస్ ప్రసాద్ అధ్యక్షతన గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రిజిస్ట్రార్ ఎన్.రజిని మాట్లాడుతూ 1980 ప్రాంతంలో తాము విద్యార్థులుగా ఉన్నపుడు రూరల్ ఏరియాలో వివిధ అంశాలపై మహిళలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను 'ప్రజాశక్తి' ఎంతో క్షుణ్ణంగా వివరించిందన్నారు. కులం, మత, ప్రాంతం వంటి ప్రాంతీయ బేధాలు లేకుండా 'ప్రజాశక్తి' వివిధ కార్యక్రమాలను ప్రచురించడంలో ఎల్లపుడూ ముందుంటుందన్నారు. విశిష్ట అతిథి, నగర మేయర్ డాక్టర్ ఆర్.శిరీష మాట్లాడుతూ 'ప్రజాశక్తి'లో రాజకీయ విశ్లేషణ వ్యాసాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఆరోగ్య చిట్కాలు, వంటలకు సంబంధించిన వ్యాసాలు, విద్యార్థులకు సంబంధించిన అంశాలు బాగా ప్రచురితమవుతాయన్నారు. విద్యార్థులు పత్రికలను చదవడం అలవాటు చేసుకోవాలని, తద్వారా జీవితంలో ఉన్నతంగా రాణించవచ్చని హితవు పలికారు. ఎటువంటి రాజకీయ శక్తులకు 'ప్రజాశక్తి' తలొగ్గదని కితాబిచ్చారు. 'ప్రజాశక్తి' సాహితీ సంస్థ జనరల్ మేనేజర్ హరికిషోర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే 1947లో 'ప్రజాశక్తి'ని స్థాపించారని, అయితే అనివార్య కారణాల వల్ల, ప్రభుత్వాల అణచివేత ధోరణి వల్ల కొన్ని సందర్భాల్లో ప్రజాశక్తి పత్రిక ముద్రణకు ఆటంకం ఏర్పడిందన్నారు. అయినప్పటికీ 43 ఏళ్లుగా నిరాటంకంగా, కరోనా పరిస్థితులను దాటుకుని 2023లోనూ విజయవంతంగా ప్రజాశక్తి పత్రిక దిగ్విజయంగా నడుస్తోందన్నారు. విద్యార్థులు, పాఠకులు, అభిమానులు 'ప్రజాశక్తి'కి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అభినందించారు. సిఐటియు రాష్ట్ర నాయకులు కందారపు మురళి మాట్లాడుతూ బ్రిటీష్ బానిస సంకెళ్లను తెంచే క్రమంలో ఏవిధంగా అయితే ఉద్యమ వీరులు తమ ప్రాణాలు అర్పించారో, అదే విధంగా 'ప్రజాశక్తి' పత్రిక ఉద్భవించి ఎంతోమంది పాఠకులను మేల్కొల్పుతూ ఒక దారి చూపించిందన్నారు. ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ 'ప్రజాశక్తి' పత్రిక నేటికీ విజయవంతంగా కొనసాగడం పాఠకులు, శ్రేయోభిలాషులు, అభిమానుల గొప్పదన్నారు. తాను తిరుపతిలో 'ప్రజాశక్తి' రాయలసీమ ఇన్‌ఛార్జి విలేకరిగా పనిచేస్తూ ఎన్నో వ్యాసాలు రాశానని, అయితే అందులో ప్రధానంగా తిరుపతిలో జరిగిన రెండు అవకతవకలపై రాష్ట్ర శాసనసభలోనూ చర్చ జరిగిందని గుర్తు చేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు అతి తక్కువ వయస్సులోనే ఎంతో పరిణతితో మాట్లాడించేందుకు ఆనాటి స్వాతంత్ర్యోద్యమ పత్రికలు ఒక ప్రేరణనని, ఆ పత్రికల్లో భాగంగా 'ప్రజాశక్తి' ఉందని చెప్పడానికి ఎంతో గర్విస్తున్నామన్నారు. ఆర్‌సి రెడ్డి విద్యాసంస్థల అధినేత ఆర్‌సి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనంతో పాటు పత్రిక పఠనం అలవాటు చేసుకుంటే సామాజికంగా మన చుట్టూ ఉన్న పరిస్థితుల గురించి అవగాహన ఏర్పడుతుందన్నారు. నవ్య సర్జికల్స్ అధినేత విజయభాస్కర్ మాట్లాడుతూ కరోనా పరిస్థితుల్లోనూ ఎటువంటి ఆర్థిక వనరులు లభించని సమయంలోనూ ఎన్నో విషయాలను 'ప్రజాశక్తి' ప్రజలకు అందించిందన్నారు. ముఖ్యంగా మెడికల్ దే కి సంబంధించి 'ప్రజాశక్తి'లో వచ్చే ఆర్టికల్స్ అద్భుతంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బ్యూరో వళిగళం గోపి, ప్రజాశక్తి అడ్వర్టైజ్మెంట్ జిల్లా ఇన్‌ఛార్జి పి. శ్రీనివాసులు, తిరుపతి సిటీ ఇన్చార్జి పి నాగరాజు, సీనియర్ రిపోర్టర్ గౌస్‌బాషా, విలేకరులు డాక్టర్ ఏ. సుదర్శన రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గురప్ప, గురుతేజ, మునిమోహన్, పాల్గొన్నారు.





నారా లోకేష్ యువగళానికి సంఘీభావ ర్యాలీలు

పుత్తూరు టౌన్ : ఎన్ని అడ్డంకులు సష్టించినా రాష్ట్రంలో ప్రజలకు భవిష్యత్తు పై భరోసా కల్పిస్తూ సాగుతున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర గురువారం నాటికి 200 రోజులు పూర్తయ్యింది. ఈ సందర్భంగా నగరి నియోజకవర్గం పుత్తూరు పట్టణం నందు సంఘీభావ పాదయాత్ర జరిగింది. నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పాల్గొన్నారు. రెండు రోజులు కూడా నడవలేరు, నాలుగురోజులకే ఆపేస్తారని వైసిపి నాయకులు ఎద్దేవా చేశారని, ఆ మాటలేవీ లెక్క చేయకుండా దిగ్విజయంగా 200 రోజులు పూర్తయ్యిందన్నారు. నాయకులు జి.జీవరత్నం నాయుడు, ఎన్ఎన్ ధనపాల్, జి.రమేష్‌బాబు పాల్గొన్నారు.

గూడూరులో.. మాజీ శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. త్వరలో ప్రారంభం కానున్న 'భవిష్యత్‌కు గ్యారంటీ.. ఇది బాబు ష్యూరిటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్‌రెడ్డి, పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు పాల్గొన్నారు.

విఎస్ఆర్ పాఠశాల్లో 'రాఖీ' వేడుకలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్, యంత్రాంగం

గూడూరు రెండో పట్టణ పరిధిలోని వి. యస్. ఆర్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాల కష్ణం రాజు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్థానాన్ని మన అన్నదమ్ములు పూర్తి చేస్తారని అన్నారు. అన్నదమ్ములు అక్కచెల్లెళ్లకు ఎపుడూ రక్షణ గా ఉండాలని ఈ రక్షాబంధన్ జరుపుతారన్నారు. ఎపిటిడబ్ల్యుఆర్ మినీ గురుకులంలో శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు, సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ డిఆర్‌యు సిసి మెంబర్ డాక్టర్ శ్యామసుందరరావు దాతృత్వంతో విద్యార్థులు తోటి పిల్లలతో కలిసి రాఖీలు కట్టుకుని సంతోషంగా గడిపారు. మిఠాయిలు పంచుకుని తిన్నారు.

పుత్తూరు టౌన్‌లో... టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు చేతికి రాఖీ కట్టి శు బాకాంక్షలు తెలిపినట్లు చిత్తూరు పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి యాళ్ల లక్ష్మీ ప్రసన్న తెలిపారు.



నారా లోకేష్‌కు రాఖీ కడుతున్న చల్లా ఉష

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

సిపిఎం సంతకాల సేకరణకు అపూర్వ స్పందన

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి, యంత్రాంగం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా సీపీఎం గురువారం చేపట్టిన సంతకాల సేకరణకు అపూర్వ స్పందన లభించింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక పెండ్లిమండపం వద్ద గురువారం సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సంతకాలు చేయడం విశేషం. గంధం మణి, పెనగడం గురవయ్య, కుమార్, రాజా, వెలివేంద్రం, గురునాథం తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురంలో... సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. నాగలాపురంలో జరిగిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు ధారాదత్తం చేస్తున్నారని వివరించారు. 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను 1200కు పెంచిన ఘనుడు మోడీ అని అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా 200తగ్గించి పండగ చేసుకోండని చెప్పడం ఎంతవరకు కరెక్టు అని విమర్శించారు. ఒకటో తేదీ సచివాలయాల వద్ద అర్జీలు ఇవ్వాలని, ఐదో తేదీ మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని తెలిపారు. నాయకులు రమేష్, ఆర్.మురగేష్, నాగరాజు, రామచంద్రారెడ్డి, మునిశంకర్, డి.అరుణాచలం, మురగన్, మురళి, అముద పాల్గొన్నారు.



శ్రీకాళహస్తిలో..

రేణిగుంటలో... తారకరామనగర్‌లో సమస్యలను పరిష్కరించాలని సచివాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గ్రామ సచివాలయం కార్యదర్శి నాగేంద్రకు వినతిపత్రం సమర్పించారు. కరెంట్ పోల్స్ వేయాలని, కాపురం ఉండే ఇళ్లకు ఇంటి పన్ను కట్టించుకోవాలని, జగనన్న ఇళ్ల జాబితాను ప్రకటించాలని, డ్వాక్రా సంఘాల మహిళలకు స్థలం కేటాయించి మహిళా భవనం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, సత్యశ్రీ, ఎన్.వి. శివానందం, జనార్ధన్, కుమారి, మేరి, రాధమ్మ, అంజలి, లలితమ్మ, దుర్గ పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో.. అంబేద్కర్ సర్కిల్ వద్ద ఒది. సిపిఎం నాయకులు జి.బాలసుబ్రమణ్యం, ఆర్.వెంకటేష్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది. నాలుగో తేదీ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



వృద్ధులకు అండగా ఉంటా : ఆర్డీవో

ప్రజాశక్తి - గూడూరు

జన్మనిచ్చిన తల్లిదండ్రులను ప్రతి బిడ్డా వారిని ఆదరించి పునర్జన్మను పొందాలని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ లోని వద్ధులకు నెలకు సరిపడా 10 బస్తాలు బియ్యం ను ఆర్డిఓ కిరణ్ కుమార్ తన దాతత్వం తో తన చేతుల మీదుగా ట్రస్ట్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీన తన మాతమూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఆశ్రమంలోని వద్ధులకు అన్నదానం చేశానన్నారురు. తాను గూడూరు లో ఆర్డీఓ గా ఉన్నంత కాలం చారిటబుల్ ట్రస్ట్ లోని వద్దులకు అండగా ఉంటూ తన వంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పోలీసు ఈవెంట్ విద్యార్థులకు పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ రెండవ, నాలుగు సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థులకు ఎవరికైతే పోలీస్ ఈవెంట్లు ఉన్నాయో వాళ్లకి పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు రిజిస్టార్ ఓఎండి హుస్సేన్ తెలిపారు. వైఎస్ఆర్సిపి స్టూడెంట్ యూనియన్ క్యాంపస్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు పరిపాలన వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15వ తేదీ వరకు పోలీస్ ఈవెంట్స్ జిల్లా ప్రధాన కేంద్రాల్లో ఉన్నాయని, అందుకోసం పీజి 2, 4 వ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశామన్నారు. అయితే ఉన్నతాధికారులు స్పందించి ఎవరైతే పోలీసు ఈవెంట్లు ఉన్నాయో వారందరూ సెప్టెంబర్ 20 నుంచి పరీక్షలు రాసుకోవచ్చు అని సూచించారని తెలిపారు.

7న గోకులాష్టమి వేడుకలు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో సెప్టెంబరు 7వ తేదీన గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గోసంరక్షణశాలలో గోపూజ, సాంస్కతిక కార్యక్రమాలు చేపడతారు. టీటీడీ హిందువుల అతిముఖ్యమైన పండుగలలో ఒకటైన జన్మాష్టమి వేడుకలను తిరుపతిలో ప్రతి ఏడాదీ అత్యంత ఘనంగా నిర్వహిస్తోంది. శ్రీ కష్ణగోలోకాన్ని తలపించే విధంగా టీటీడీ శ్రీవేంకటేశ్వర గోశాలలో ఏర్పాట్లను చేయనుంది. సాయంత్రం 6 గంటలకు టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ కార్యక్రమం నిర్వహించనున్నారు.

సామాన్య భక్తులకు పెద్దపీట


శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

'గరుడ సేవ' రోజు ద్విచక్ర వాహనాలు రద్దు

నడక మార్గాల్లో నిబంధనలు కొనసాగింపు

జిల్లా యంత్రాంగంతో సమన్వయం

టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి వెల్లడి



ప్రజాశక్తి - తిరుమల

అధికమాసం కారణంగా ఈ ఏడాది సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో జరిగే రెండు బ్రహ్మోత్సవాలకు విశేషంగా భక్తులు విచ్చేసే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం విస్తతంగా ఏర్పాట్లు చేపడుతున్నామని టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, తిరుపతి కార్పొరేషన్ కమిషనర్, టీటీడీలోని అన్నివిభాగాల అధికారులతో ఈవో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఈవో మీడియాతో మాట్లాడుతూ సెప్టెంబర్ 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 15 నుంచి 23 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. సెప్టెంబరు 18న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు. ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా శ్రీనివాస సేతు, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల హాస్టల్ భవనం, తిరుమలలో విశ్రాంతి గహాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు, రాత్రి 7 నుండి 9 గంటల వరకు వాహనసేవలు జరుగుతాయన్నారు. గరుడసేవను రాత్రి 7 గంటలకు ప్రారంభించి భక్తులందరికీ దర్శనం కల్పిస్తూ నిదానంగా ముందుకు తీసుకెళతామని తెలిపారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామని, వారికి సంతప్తికరంగా వాహనసేవల దర్శనంతోపాటు మూలమూర్తి దర్శనం కల్పిస్తామని చెప్పారు. బ్రేక్ దర్శనాలకు సిఫారసు లేఖలు స్వీకరించబడవని, స్వయంగా వచ్చే ప్రొటోకాల్ ప్రముఖులను మాత్రమే అనుమతిస్తామని వివరించారు. వద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులు తదితర ప్రివిలేజ్డ్ దర్శనాలను రద్దు చేసినట్టు వెల్లడించారు. శ్రీవాణి ట్రస్టు నిధులతో ఆలయాలు నిర్మించిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మత్స్యకార ప్రాంతాల్లోని భక్తులకు రోజుకు వెయ్యి మంది చొప్పున బ్రహ్మోత్సవ దర్శనం చేయిస్తామని తెలిపారు. వీరికి ఉచితంగా రవాణా, భోజనం, బస కల్పిస్తామన్నారు. భక్తుల భద్రత దష్ట్యా సెప్టెంబరు 22న గరుడసేవ నాడు ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాల రాకపోకలను రద్దు చేశామన్నారు. జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని భక్తులకు రవాణా, వైద్యం తదితర సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. మీడియా సమావేశంలో శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, డిఎల్వో వీర్రాజు, అదనపు ఎస్పీ మునిరామయ్య, ఆర్టీసీ ఇన్ఛార్జి ఆర్ఎం పాల్గొన్నారు.



'ఆకృతి' బట్టల షోరూం ప్రారంభం

తిరుపతి సిటీ : స్థానిక వివి మహల్ రోడ్డులో ఆకృతి బట్టల షోరూమ్ ను గురువారం కేరళ వాయిద్యాల మధ్య అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ డాక్టర్ శిరీష జ్యోతి ప్రజ్వలనం చేసి షోరూంను ప్రారంభించారు. అనంతరం షోరూంలోని చీరల వివరాలు అడిగి తెలుసుకొని 8వేల రూపాయలు అందించి తొలి చీరను కొనుక్కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆకతి షోరూం యాజమాన్యం సొంత పరిశ్రమ ద్వారా నేత చీరలను, పట్టు చీరలను తయారు చేసి నాణ్యతతో కూడిన చీరలను సరసమైన ధరలకు తిరుపతి ప్రజలకు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. షోరూమ్ అధినేత పుల్లయ్య, లక్ష్మీ దంపతులు, జనరల్ మేనేజర్ సీతారాం మాట్లాడుతూ 99 రూపాయల చీరల నుంచి 30 వేల రూపాయలు చీరల వరకు తమ షోరూమ్ లో అందుబాటులో ఉంటుందన్నారు. బయట పదివేల రూపాయలు విలువ చేసే తలంబ్రాలు చీర,కంచి పట్టుచీర,తమ వద్ద రెండు చీరలు కలిపి 5వేలకే అందిస్తున్నట్లు తెలిపారు. 1499 రూపాయలకే పట్టు చీరతో పాటు వడ్డానం అందిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం పొడవున ఏదో ఒక ఆఫర్తో వినియోగదారులకు అందుబాటులో ఉంటామని వారు తెలిపారు.



ఈకెవైసి చేసుకుంటేనే పెట్టుబడి సాయం

ప్రజాశక్తి -ఏర్పేడు

మండల కేంద్రమైన ఏర్పేడు లో ప్రగతి భవనం నందు సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీడీవో గిడ్డయ్య అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ అధికారి షణ్ముఖం మాట్లాడుతూ రైతులు ఈకెవైసి తప్పనిసరిగా చేసుకుంటేనే పెట్టుబడి సాయం అందుతుందని చెప్పారు. కుటుంబ యజమాని చనిపోతే పట్టాదారు పాసు పుస్తకాలు అతని భార్యపేరుపై కానీ, కుమారులపై కానీ చేసుకుంటేనే పెట్టుబడి సాయం అందుతుందన్నారు. అక్టోబర్‌లో రైతులకు సబ్సిడీపై స్ప్రేయర్లు, తార్పాలిన్ పట్టలు ఇస్తామన్నారు. పశువైద్యాధికారి శివారెడ్డి మాట్లాడుతూ సంచార అత్యవసర వైద్యసేవలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ ఇన్‌ఛార్జి సుబ్రమణ్యం మాట్లాడుతూ జలజీవన్ మిషన్ టెండర్లకు ఎవరూ రావడం లేదన్నారు. హౌసింగ్‌ఎఇ అమరనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాస్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య, బండారుపల్లి వైస్ ఎంపీపీ తిరుపతి జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

'మన పార్టీ... మన బాధ్యత' పోస్టర్ విడుదల

గూడూరు రూరల్ : జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు అండగా 'మన పార్టీ మన బాధ్యత' కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ తెలిపారు. గూడూరు జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం మన పార్టీ మన బాధ్యత పోస్టర్లు విడుదల చేసారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్ మాట్లాడుతూ పార్టీ అధినేతకు చేయూత ఇచ్చేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, గూగుల్ పే, ఫోన్ పే 7288040505 ద్వారా నగదు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అవినాష్, సాయి, వెంకీ, కౌశిక్, శ్రీనాథ్, ధన తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా క్రీడాకారుల దినోత్సవం

ప్రజాశక్తి -తొట్టంబేడు

శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా క్రీడాకారుల దినోత్సవం నిర్వహించారు. ప్రముఖ హాకీ కీరాకారుడు ధ్యాన్ చంద్ జన్మదిన పురస్కరించుకొని క్రీడాకారుల దినోత్సవంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు పోటీల్లో గెలుపొందిన వారికి ప్రిన్సిపల్ రూప దేవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ. రోజువారి దినచర్యలో విద్యార్థులకు ఆటలు కూడా ఓ భాగంగా నిర్వహించాలన్నారు శారీరకంగా, దఢంగా, విద్యార్థులు ఉంటారన్నారు ఈ కార్యక్రమంలో ఏ జి యం సురేష్, డీన్ సుబ్రహ్మణ్యం, కల్పన, జానకి, మేఘన, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ఎంపిక

క్యాంపస్ : డిపార్ట్ మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రి అండ్ ఇంటర్నల్ ట్రేడ్, ఇన్వెస్ట్ ఇండియా, విల్ గ్రో సంస్థల భాగస్వామ్యం తో నిర్వహించనున్న నేషనల్ ఇంక్యుబేటర్ కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కార్యక్రమానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, తిరుపతిలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం అగ్రిబిజినెస్ ఇంక్యుబేటర్ ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని వ్యవసాయ పరిశోధనా స్థానం సహ పరిశోధనా సంచాలకులు డా.సి.రమణ తెలిపారు. స్టార్టప్ ఇండియా ప్లాట్‌ఫాం ద్వారా గత నెల దేశం లోని అన్ని రంగాల ఇంక్యుబేటర్‌లను దరఖాస్తుల కోసం పిలుపునివ్వగా వివిధ పరిశ్రమలకు చెందిన నిపుణులతో కూడిన జ్యూరీ ప్యానెల్ 83 దరఖాస్తులను మూల్యాంకనం చేసింది. వీటిలో 25 అసాధారణమైన ఇంక్యుబేటర్లను నేషనల్ ఇంక్యుబేటర్ కెపాసిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కు ఎంపిక చేశారు.

'ఉజ్వల' లబ్దిదారులకు ఉచిత గ్యాస్ ఇవ్వాలి

ప్రజాశక్తి - సత్యవేడు

కేంద్ర ప్రభుత్వ పథకమైన ఉజ్వల కింద శ్రీ సిటీ పరిధిలోని అర్హులైన పేదలకు తక్షణమే ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందివ్వాలని పలువురు సర్పంచులు గ్రామస్తులు గురువారం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు శ్రీ సిటీ పరిధిలోని ఆరూరు, మల్ల వారి పాలెం ఈస్ట్, చెరివి, మల్ల వారి పాలెం వెస్ట్, ఇరుగుళం పంచాయతీల పరిధిలో అనేకమంది ఇంతవరకు వంట గ్యాస్ కనెక్షన్లు పొందలేక అవస్థలు పడుతున్నారని వారు అధికారుల దష్టికి తీసుకువచ్చారు

బియ్యం రేషన్ కార్డులు ఉండి.. డిపాజిట్లు కూడా చెల్లించలేక వంట గ్యాస్ కనెక్షన్ లేక చాలామంది ఉన్నారని వారికి ఉజ్వల పథకం కింద న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గతంలోనూ ఈ పథకం కింద న్యాయం చేయాలని కొన్ని గ్యాస్ ఏజెన్సీలకు దరఖాస్తులు చేసుకున్నా నిర్వాహకుల నుంచి న్యాయం జరగలేదని వారు



వాపోయారు కొందరు డీలర్లు ప్రధానమంత్రి మోది నుంచి ఆదేశాలు రాలేదంటూ వెటకారంగా సమాధానం చెప్పారన్నారు. రెవెన్యూ అధికారులు తక్షణం గ్యాస్ ఏజెన్సీల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి బియ్యం కార్డు ఉండి.. ఇంతవరకు గ్యాస్ కనెక్షన్లు పొందలేని వారికి న్యాయం చేయాలని వారు సత్యవేడు డిప్యూటీ తాసిల్దార్ రవిచంద్ర కు వినతి పత్రం అందించారు

ఇటీవల ప్రధానమంత్రి మోడీ నేతత్వంలో నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో దేశవ్యాప్తంగా ఉజ్వల పథకం కింద 75 లక్షల గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి క్యాబినెట్ ఆమోదించిన విషయాన్ని కూడా రెవెన్యూ అధికారుల దష్టికి సర్పంచులు తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో శ్రీ సిటీ పరిధి వైసిపి నాయకులు కమల్, సన్యాసయ్య, పరంధాం, సంజయ్ సర్పంచులు అలిమేలు పార్వతీ సన్యాసయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవ వేడుకలు

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం శ్రీనివాస ఆడిటోరియంలో ప్రపంచ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్టార్టప్ ఎకో సిస్టమ్ ఎంగేజ్‌మెంట్, సజనాత్మకత , సహకారాన్ని ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సదస్సు స్పష్టమైన లక్ష్యాన్ని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ వివరించారు. విశ్వవిద్యాలయంలో ఉపాధికి ప్రత్యామ్నాయంగా స్టార్టప్, వ్యవస్థాపకత పర్యావరణ వ్యవస్థ అభివద్ధి, సజనాత్మకత, జట్టుకషి, అవగాహనను పెంపొందించడం జరుగుతుందన్నారు. ఇస్రో బెంగుళూరు డైరెక్టర్



ఎన్.సుధీర్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల నుండి పూర్వ విద్యార్థులు కెపాసిటీ బిల్డింగ్ స్టార్టప్‌లకు ఇస్రో మద్దతు గురించి "స్పిన్" యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మిషన్ చంద్రయాన్-3లో భాగమైన చిన్న స్టార్టప్‌లు చంద్రునిపైకి ఎలా అడుగుపెట్టాయో చెప్పి విద్యార్థులను ప్రేరేపించారు. భారతదేశంలో స్టార్టప్‌ల అవకాశాలపై డాక్టర్ అభిలాషాగౌర్ మాట్లాడుతూ భారతదేశంలోని స్టార్టప్‌ల గణాంక వివరాలు, ఎకో సిస్టమ్ అభివద్ధికి తోడ్పడే ప్రభుత్వ కార్యక్రమాల గురించి ఆమె అనేక విషయాలు అందించారు. రూసా సిఇఒ వంశీ రాయల్ సంధానకర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్వీయూతో కొన్ని ఒప్పందాలు ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె రాజారెడ్డి ద్వారా జరిగాయి.

ఆయుర్వేద ఆరోగ్య చిట్కాలపై అవగాహన

క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్ర రీడర్ డాక్టర్ డి. ఉమాదేవి "మహిళల కోసం ఆయుర్వేద ఆరోగ్య చిట్కాలు"అనే అంశంపై జాతీయ వెబినార్ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్ డి.ఉమాదేవి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి ఆయుర్వేదం ఎంతో ప్రాచుర్యం పొందినదని, ఆయుర్వేద వైద్యం ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా మన ఆరోగ్యాన్ని కాపాడుతుందని అన్నారు. మహిళా అధ్యయన కేంద్ర అధిపతి డాక్టర్ పి.నీరజ మాట్లాడుతూ ఆయుర్వేద ప్రాముఖ్యతను వివరిస్తూ చిన్ని చిన్ని చిట్కాల ద్వారా ఎన్నో వ్యాధులను నయం చేసుకోవచ్చని తెలిపారు. ఎస్వి ఆయుర్వేద మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్, కాయచికిత్స శాఖ అధిపతి డాక్టర్ ఎస్. జ్ఞాన ప్రసూన మాట్లాడుతూ నిద్రలేమి, నీరసం, మతిమరుపు, స్త్రీలకు సంబంధించినటువంటి గర్భకోశ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికి చిట్కాలను, ఆహార నియమాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



'జగనన్న చేయూత' లబ్దిదారుల ధర్నా

పుత్తూరు టౌన్: ప్రభుత్వం అందిస్తున్న జగనన్న పథకం దరఖాస్తుల చివరితేదీ 31 కావడంతో లబ్దిదారులు చాలా మంది నష్టపోతున్నారని సిపిఐ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఒ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు ఆర్.మహేష్ మాట్లాడుతూ 31వ తేదీ చివరిరోజైనా ఇన్‌కం, క్యాస్ట్ సర్టిఫికేట్లను మంజూరు చేయకపోవడంతో నష్టపోతున్నామన్నారు. సచివాలయాల చుట్టూ, తహశీల్దార్ చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయిందన్నారు. గోపి, వడివేలు, పరిమళ, ఆదిలక్ష్మి, వరాలు పాల్గొన్నారు.



విశ్వసంస్కృత దినోత్సవ వేడుకలు

క్యాంపస్ : తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నడిచే శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయంలో గురువారం శ్రావణ పౌర్ణమి పురస్కరించుకుని విశ్వసంస్కత దినోత్సవము వేద విశ్వవిద్యాలయ ఉప కులపతులు ఆచార్య రాణి సదాశివ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సారస్వతాథితులుగా ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపల్ , వేద భాష్యం శాస్త్ర పండితులు కుప్ప శివ సుబ్రహ్మణ్య అవధాని, ఆత్మీయ అతిథులుగా తి.తి.దే చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.ఏ.వి. రాధేశ్యామ్, సంకాయ ప్రముఖులు గోలి సుబ్రహ్మణ్య శర్మ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేద్దాం: చిట్టిబాబు

తిరుపతి(మంగళం): రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులుగా కషి చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ గౌడపేరు చిట్టిబాబు పిలుపునిచ్చారు. గురువారం జిల్లాల నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎన్ హెచ్ ఆర్ ఎస్ జె సి తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా బి.బాబు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా దేవరపల్లి వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శిగా ఏ మునికష్ణ, కే.దేవరాజులు, ఏ.మోహనరూప, అలాగే మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా డిఎం చంద్రకళ లను నియమిస్తూ ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మెహతాబ్ రాయ్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

మార్కెట్లోకి 'ఇసుజు డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్'

తిరుపతి సిటీ : ఇసుజు మోటర్స్ ఇండియా తమ పూర్తి సరికొత్త డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్ వేరియంట్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. స్థానిక ఇసుజు మోటార్స్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషిమోటో మాట్లాడుతూ ఇది వాణిజ్య వాహన విభాగంలో 'స్మార్టెస్ట్'గా కనిపించే క్రూ-క్యాబ్ పికప్, సాధారణత కు మించిన ('బియాండ్ ది ఆర్డినరీ') వాహనము అని పేర్కొన్నారు. ఇదిస్మార్ట్ లుక్స్, కఠినమైన, మన్నికైన వర్క్‌హార్స్ సామర్థ్యం, భద్రత, ప్రయాణీకుల వాహనపు తరహా సౌకర్యం వంటి కలయికతో భారతదేశంలో పికప్ సంస్కతి స్ఫూర్తిని కలిగి ఉందన్నారు.





చేతిబోరు మరమ్మతు

పుత్తూరు టౌన్ : తడుకు పంచాయతీ వేణుగోపాలపురం గ్రామంలో తాగునీటి బోరు మరమ్మతుకు గురయ్యిందని మండల సమావేశంలో సర్పంచి బొబ్బిలి వెంకటేష్ నిలదీయడంతో అధికారులు స్పందించారు. బోర్ మెకానిక్ లీలాకృష్ణ ద్వారా మరమ్మతు చేయించి తాగునీటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

ఆహారపు అలవాట్లపై అవగాహన సదస్సు

తిరుపతి సిటీ : ఎస్వీ వైద్య కళాశాల ఆహారపు అలవాటులో మధుమేహ వ్యాధిని , ఊబకాయమును తగ్గించుకోవడం ఎలా అనే అంశం మీద ఒక్కరోజు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. పూణే బిజె ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ జె వి. జగన్నాథ్ దీక్షిత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారపు అలవాట్లలో మార్పులు చేసుకున్నట్లయితే మధుమేహ వ్యాధి నుండి, ఊబకాయము నుండి ఉపశమనం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వైద్య విభాగ అధిపతి డాక్టర్ సునీత, డాక్టర్ ఆది నటేష్ పాల్గొన్నారు.

రోడ్లు,డ్రైనేజి పనులను త్వరలోనే పరిష్కరిస్తా

కోట : పంచాయతీ, పట్టణ పరిధిలో ఉండే ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపురెడ్డి వినోద్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కోట మండలంలోని కోట పంచాయతీ లో అన్ని రకాల సమస్యలను తెలుసుకోవడానికి ప్రత్యక్షంగా ఇంటింటి కెళ్ళి ఏ సమస్యలో ఉన్నాయో అడిగి తెలుసుకున్నామన్నారు. త్వరలోనే ఈ సమస్యలన్నీ గూడూరు ఎమ్మెల్యే వెలకపల్లి వరప్రసాదరావు, అదేవిధంగా పై స్థాయి అధికారులతో మాట్లాడి త్వరలోనే ఆయా సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.



ప్రహరీ గోడకు భూమి పూజ

ప్రజాశక్తి - కెవిబిపురం

కేవీబీ పురం మండలంలోని జడ్పీ హైస్కూల్ కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ జరిగింది. ముఖ్య అతిథులుగా సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం, జెడ్పి సి ఈ ఓ ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందన్నారు ప్రతి పాఠశాల అందంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యార్థులకు ప్రతి గదిలోనూ ఫ్యాన్ లైట్స్ ఉండేలా చూస్తున్నామన్నారు. కేవీబీ పురం మండలంలోని జడ్పీ హైస్కూల్ కు ఐదు లక్షల విలువతో పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గవర్ల కృష్ణయ్య, ఎంపిపి మునిలక్ష్మి, నందకుమార, వసంతలాల్‌బాబు యాదవ్ పాల్గొన్నారు.

నిరాశ్రయుల వసతిగృహంలో అన్నదానం

గూడూరు రూరల్ : గమళ్ల పాలెం ప్రాంతంలో ఉన్న మెప్మా ,మున్సిపాలిటీ సౌజన్యంతో నిర్వహిస్తున్న మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసతి గహం , గాడ్ గ్రెస్ వసతి గృహాల్లో మయూరి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా దక్పధాన్ని అలవర్చుకోవాలన్నారు. యువత సేవా కార్యక్రమాలు వైపు దష్టి సారించాలి అన్నారు.

మహా జాబ్ మేళాలో 20 మంది ఎంపిక

పాకాల: మహా జాబ్ మేళాలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన 20 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ మొహిద్దీన్ భాష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి ఎస్ వి ఆర్ట్స్ కళాశాలలో కళాశాల విద్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహా జాబ్ మేళాకు 32 కంపెనీలు వచ్చాయని అన్నారు. జెకెసి సమన్వయకర్త డాక్టర్ ఎస్ వి రమేష్ కుమార్ ఇచ్చిన శిక్షణ విద్యార్థులకు బాగా ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి రమేష్ కుమార్, మోహన్ బెహరా, రమణమ్మ, వినోద్, మాధవి పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లుకు నివాళి

తొట్టంబేడు : మండలంలోని పూడి గ్రామంలో వైఎస్‌ఆర్సిపి కార్యకర్త వల్లం వెంకటేశ్వర్లు అనారోగ్య రీత్యా బుధవారం మృతిచెందాడు. భౌతికకాయానికి శ్రీకాళహస్తి శాసన సభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి అత్త అనసూయ రెడ్డీ నివాళులర్పించి పూలమాల వేసి, 5వేల రూపాయలు నగదును ఆర్థిక సహాయం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీటీసీ గురుస్వామినాయుడు, నరసింహులు నాయుడు, బాలాజీ పాల్గొన్నారు.

మల్లాడి డ్రగ్ కంపెనీ కార్మిక కుటుంబానికి న్యాయం చేయాలి

ఏర్పేడు : మండలంలోని చెన్నంపల్లికి చెందిన బాబు మల్లాడి డ్రగ్స్ కంపెనీలో కార్మికుడుగా పనిచేస్తున్నాడు. ఇతను హఠాత్తుగా చనిపోవడం పై గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతని ఒంటిపై గాయాలు ఉండడం పై అతని ఎవరో కొట్టి చంపారని భావిస్తున్నారు. ఇతను మరణించడంతో ఇతనిపై ఆధారపడ



కుటుంబం రోడ్డున పడింది. అతని కుటుంబానికి ఉపాధి కల్పించడంతో పాటు, నష్టపరిహారం ఇప్పించాలని తహశీల్దార్‌కు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కె. రంగయ్య, కేవీపీస్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, సిఐటియు నాయకులు కే రాజేంద్ర, రైతు సంఘం నాయకులు ధర్మారెడ్డి, సిపిఎం నాయకులు కే చంద్ర పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయండి : సిపిఐ

బిఎన్ కండ్రిగ : ఆగస్టు 17న విశాఖపట్నంలో ప్రారంభమైన బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు చిన్నిరాజు, కత్తిరవి ఆధ్వర్యంలో కరపత్రాలు పంచారు.

కందాడులో ఆంగ్లంపై టీచర్లకు శిక్షణ

ఏర్పేడు: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందాడలో ఆంగ్లముపై సీఆర్పీ ట్రైనింగ్ జరిగినది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్ మాట్లాడుతూ సృజనాత్మకతను పెంపొందించుకుని నూతన టెక్నాలజీ సహకారంతో పిల్లలకు ఆంగ్లంపై పట్టు ఉండేలా చూడాలన్నారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ ఐఎఫ్బి ప్యానల్ ద్వారా విద్యా బోధన జరగాలని కోరారు. ఈ ట్రైనింగ్ లో రేణిగుంట, వడమాలపేట, ఏర్పేడు మండలాల స్కూల్ అసిస్టెంట్లు 45 మంది పాల్గొన్నారు.

రైల్వే కాలనీలో చోరీ

తిరుపతి సిటీ: రైల్వే కాలనీలోని ఓ ఇంటిలో చోరీ జరిగిన ఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు...ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే కాలనీ మొదటి లైన్ లో మైతిలి అనే మహిళా నివసిస్తోంది. బుధవారం రాత్రి ప్రవచనాలు చెప్పేందుకు బయట వెళ్లిన మైతిలి రాత్రి మూడు గంటలకు ఇంటికి వచ్చింది. అప్పటికే ఇంటి తలుపులు బద్దలు కొట్టి ఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, చోరీ జరిగిన తీరును పరిశీలించి, వేలిముద్రలు సేకరించారు. ఇంటిలో 50 గ్రాముల బంగారం, 3 కేజీల వెండితో పాటు 30 వేల నగదు చోరీ జరిగినట్లు బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





వేటగాళ్ల ఉచ్చులో వ్యక్తి మృతి

ఏర్పేడు : మండలంలోని ముసలిపేడు గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఎస్టి కాలనీకి చెందిన పొన్నూరు బత్తయ్య (50 సం.) ముసలిపేడు అడవిలోని వేటగాళ్లు వన్య మగాల కోసం ఏర్పాటు చేసినటువంటి కరెంట్ తీగలు తగిలి అక్కడికక్కడే మతి చెందాడు. మృతదేహం ముళ్లపొదల్లో కనిపించింది.